# శకుంతలు

నందం రామారావు

"దయచేసి నన్ను ఇబ్బందిపెట్టక మీరెళ్ళిరండి''

''అదేం కుదరదు. చాలాకాలానికి అందరం కలిశాం''

''అయితే...''

''ఈ రాత్రికి పండుగ చేసుకోక తప్పదు''

''ఆ పండుగతోపాటు 'కలశం' ఎత్తక తప్పదు''

''కలశమా?'' అన్నాను అర్థంకాక.

''అవును బ్రదర్! మన భాషలో 'కలశ'మంటే 'మంద'ని అర్థం''

అందరూ నవ్వారు.

''మరి, మందు పక్కన మగువ కూడా వుండాలి కదా?''

''అదీ వుంటుంది''

''మరి గురువుగారో?''


''మీరెన్నైనా చెప్పండి. నేను మాత్రం రాను'' అన్నాను.

''నువ్వు రాకపోతే అస్సలు మేమెవ్వరం ఎంజాయ్ చెయ్యం. జస్ట్ మాతో వుండు చాలు. నీ పాతివ్రత్యానికేం భంగం రాదు''.

''నువ్వు గనుక రాకపోతే కార్లో బలవంతంగా కూర్చోబెట్టుకోవలసి వుంటుంది''.

''ఐనా, ఈరోజుల్లో కూడా నువ్విలా వుండటం ఏం బావుండ లేదోయ్''

''మాతో వస్తే 'కథ' రాయడానికేమైనా ప్లాట్ దొరుకుతుందేమో ఆలోచించు. ఎంతైనా రచయితవు గదా!''



మావూళ్ళో చిన్నతనంలో అందరం కలిసి టెన్త్ వరకూ చదువుకున్నాం. ఆ తర్వాత పై చదువులకు తలోదారి వెళ్ళిపోయి జీవితాల్లో ఆర్థికంగా బాగా స్థిరపడిపోయి, తలోచోట వుంటూ, అందరం కలుసుకోవాలని ఫోన్లు చేసుకుని ఇదిగో, ఇప్పుడు, ఇక్కడ మావూళ్ళో బందర్లో కలుసుకున్నాం.

* * *

సీరియస్‌గా రాసుకుంటున్న నేను ఫోన్ మోగడం తో అందుకున్నాను.

''నేను రామారావును మాట్లాడుతున్నాను'' అన్నా ను.

''నువ్వెంటనే బీచ్ రోడ్‌లో వున్న గెస్ట్‌హౌస్‌కు వచ్చేయ్. ఒరేయ్ ఆలస్యం చేయకు'' అంటూ మోహన్ ఫోన్ పెట్టేశాడు.

ఐతే, నేను వెళ్ళక తప్పదన్నమాట.

నేను వెళ్ళేసరికి అందరూ చాలా ఉత్సాహంగా వున్నారు.

వరండాలో చక్కగా కార్పెట్స్ పరిచి వున్నాయి. వాటిమీద మోహన్, రంగడు, భాస్కరం,

వేమన కూర్చుని వున్నారు.

వారికెదురుగా తాగడానికి విస్కీ బాటిల్స్, బీరుసీసాలు, తినడానికి కారం జీడిపప్పులు, చిప్స్, వుడకేసిన కోడిగుడ్లు, చక్రాల్లా కోసిన ఉల్లిపాయలు, టమోటాలూ వున్నాయి. వాళ్ళందరితోపాటు కూర్చుని నేను కబుర్లతో కాలక్షేపం చేయగలను. కానీ, ఇటువంటి పార్టీలంటే నాకు మొదటినుంచీ ఇష్టం లేదు.

''లోపల గదిలో కూర్చోక ఈ వరండాలో ఎందుకు? ఎవరైనా చూస్తే?'' అన్నాను.

''చూస్తే ఏమీకాదు. మనకున్న ధైర్యం వాళ్ళకు లేదని తలచుకుని గుండాగి చస్తారు''.

''ఇక్కడి వాతావరణం హాయిగా వుంది కదూ. ఏదీ ఒక్కసారి వర్ణించు''

నేనేమీ మాట్లాడకుండా చుట్టూ పరికించాను.

అప్పుడే వెలుగు కరిగిపోతోంది. పడమటి దిశలో కృంగిపోతున్న సూర్యబింబం వాళ్ళు తాగుతున్న ద్రవంలా ఎర్రగా వుంది. వెలుగూ, చీకటి కాని ఆ సమయం వింతగా వుంది. మళ్ళీ మళ్ళీ చూడాలనిపించేటంత ముచ్చటగా వుంది.

ఎప్పుడైనా అలా ఆరుబయటికెళ్ళి చూస్తేనేగానీ ఆ అందం తెలిసిరాదు.

నేను జీడిపప్పు ముక్కలు తీసుకుని తింటూ వుండగా, రంగడు పేకలు తీసుకొచ్చి, అందర్నీ సరిగ్గా కూర్చోమని చెప్పి, ముక్కలు పంచసాగాడు.

సరిగ్గా ఆ సమయంలోనే గాజుల చప్పుడైతే తలెత్తి చూశాను.

గదిలోంచి ఓ యువతి పమిట నిండుగా కప్పుకుని వచ్చి సరాసరి పక్కన కూర్చుంది. నేనామెను పూర్తిగా గమనించడానికి అవకాశం లేకపోయింది.

మోహన్ నా పక్కనే వున్నాడు. వేమన పేకలు పంచుతున్నాడు.

''ఈసారి జాక్‌పాట్ నేనే కొడతాను'' రంగడు.

''జాక్‌పాట్ నువ్వేం కొట్టలేవ్ బ్రదర్. ఈసారి జోకర్ నాకే వస్తుంది'' అన్నాడు మోహన్.

''జోకర్ లాంటి ముక్క నీ పక్కనుండగా ఇంక నీకు జోకరెందుకోయ్!'' అన్నాను.

ఆ మాటకి అందరూ నవ్వారు.

అందరూ నవ్వుతుండగా ఆ అమ్మాయి నాకేసి చూసి సన్నగా నవ్వి వూరుకుంది.

''ఏమైనా గురువుగారు గురువుగారే''

''ఐనా ఏం లాభం. మనతో కలవరుగా''

''అయ్యో! మాటల్లో మరచిపోయాం. ఇదిగో శకుంతలా! వీరే మా గురువుగారు. ఇందాక చెప్పానే...''

అప్పుడు తలెత్తి చూశాను శకుంతలను.

శకుంతల నిండుగా నవ్వుతూ – ''నమస్కారం. మీరు కథలు రాస్తారు ు కథలు కొన్ని పత్రికలో చదివాను. ఐ లైక్ యూ వెరీమచ్. మిమ్మల్ని కలుసుకోవాలని నేనే ః ుబట్టి మిమ్మల్ని ఇక్కడికి పిలిపించాను. వచ్చారు. ంక్స్!'' అంది.

శకుంతల!

ఈ పేరంటే నాకు మొదటిః ుంచీ చాలా ఇష్టం.

శకుంతలను హీరోయిన్‌గా చేసి చాలా గొప్ప కథ రాయాలనిపించేది.

చాలా రోజుల నుంచే ఆ ప్రయత్నంలో వున్నాను. అయితే, ఇప్పుడు, ఇక్కడ 'శకుంతల' పేరుతో ఈ రూపంలో నాకెదురుగా వుండడం నాకు బాధనిపించింది.

''శకుంతల!'' నాకిష్టమైన పేరు.

అందుకే బాధనిపించింది.

శకుంతల!

ఎంతందమైన పేరు!

నా చిన్నతనంలో మా ఇంటి పక్కన 'శకుంతల' అనే యువతి వుండేది. ఆమె చాలా గొప్ప అందంగా వుండేది. ఆమెను చూడ్డంకోసం జనం వీధిలో ఎగబడేవారు. మల్లెపూవులా, గులాబీల పరిమళంలా, వెన్నెల్లా వుండేది. నా చిన్నతనంలో అందమంటే ఏవిటో తెలియకపోయినా ఆమెను ఆరాధించాను. అదిగో, అప్పటినుండి 'శకుంతల' పేరుతో కథ రాయాలని!

డబ్బుకోసం కక్కుర్తిపడి అందరితో తిరిగే ఈ శకుంతల కథలు చదువుతుందా?

''రాగానే మీరు నా మీద పెద్ద జోక్ వేశారు – జోకర్‌నని. అవున్లెండి. నిజంగా నేను జోకర్‌నే. పేక ముక్కలన్నింటికీ జోకర్ కలిసినట్లుగా అందరి మగాళ్ళతో నేను కలిసిపోతాననే గదా మీ అభిప్రాయం'' అంటూ అంతలోనే నవ్వేసింది శకుంతల.

ఈసారి నేను కొంచెం నొచ్చుకున్న మాట నిజం – అలా ఎందుకన్నానా? అని. ఐతే, నేనామెను ఆ ఉద్దేశంతో అనలేదు. కేవలం సరదాకోసం అన్నానే గానీ మరో అభిప్రాయం నాకు లేదు.

''మీకు కష్టం కలిగితే..''

నా మాట పూర్తికాకమునుపే ఆమె అందుకుని –

''మీరు రచయితలు. మీరు ఎలా మాట్లాడినా సంతోషిస్తాను. నేనిక్కడికొచ్చింది మిమ్మల్ని సంతోషపరచడానికే గదా'' అంటూ మోహన్ చేతిని పట్టుకుని అవతలకు తీసుకెళ్ళి ఏదో మాట్లాడింది. కొద్దిసేపటి తర్వాత వాడు నా దగ్గరకొచ్చి –

''గురూ! శకుంతల నీతో మాట్లాడాలని ఉబలాటపడుతోంది. అదిగో, ఆ గదిలో నీకోసం చూస్తూ వుంది. వెళ్ళిరా. ఎంతసేపైనా ఫర్లేదు. మేం ఇక్కడ పేకాడుతూ కూర్చుంటాం. ఒకవేళ... అనిపిస్తే చెప్పు. శకుంతల నిన్ను కాదనదు''.

శకుంతల ఎందుకు కబురు చేసిందో గానీ నేను వెళ్ళక తప్పలేదు!

నేనా గదిలోకి వెళ్ళేసరికి శకుంతల –

''రండి'' అంటూ మంచంమీద నుంచి లేచింది.

''కూర్చో'' అంటూ నేను ఆ గదిలో వేరే ఏ కుర్చీ లేకపోవడం వల్ల మంచంమీద కూర్చోక తప్పలేదు.

శకుంతల వచ్చి నా పక్కనే కూర్చుని –

''మీరు అందర్లాంటివారు కాదటగా'' అంది.


''అంటే?''

''అదే.. మీరు...'' అంటూ ఫక్కున నవ్వేసి నా చేతిని తన చేతిలోకి తీసుకుని నిమరసాగింది.

''నాకు కథలంటే మొదటినుంచీ ఎంతో ఇష్టం. మీ కథలు చదివాను. వయసు, బుద్ధి గొప్పగా రాశారు. స్త్రీ జీవితాన్ని చక్కగా అవగాహన చేసుకుని రాశారు'' అంది.

శకుంతల మాట్లాడుతూ నా కళ్ళల్లోకి అదోమాదిరిగా చూడసాగింది. తన కాళ్ళతో నా కాళ్ళను తొక్కుతూ, నా జుట్టులోకి వేళ్ళుపోనిచ్చి దగ్గరకు తీసుకుని ముద్దుపెట్టుకోబోయింది.

ఆమె ప్రయత్నాన్ని వారించి –



## మొటిమలను పోగొట్టేదెలా!

బేకరీ, ఆయిలీ ఫుడ్‌ను ఎక్కువగా తీసుకోవడంతో పాటు సరైన శుభ్రత పాటించని కారణం గా మొటిమలు ఎక్కువగా వస్తుంటాయి. మొటిమలు పోయాక కూడా వాటి తాలూకు మచ్చలు ముఖాన్ని అంధవికారంగా చేస్తాయి. కొంత మంది మొటిమలను పోగొట్టాలని వాటిని గిల్లుతుంటారు. ఇటువంటప్పుడు రక్తస్రావం అవడం, నొప్పి మొదలైన సమస్యలు తలెత్తు తాయి. మొటిమలు, మచ్చలు తగ్గిపోవాలంటే ఈ టిప్స్ పాటించి చూడండి.

- సీమ బాదాం పప్పును దంచి పిండి పాలను తీసి రాసుకుంటే మొటిమలు తగ్గిపో తాయి.
- తాటిముంజలలోని నీటిని మొటిమలపై రాసినా తగ్గిపోతాయి.
- మంచి గంధంలో హారతి కర్పూరంను కలిపి రాస్తే మొటిమలు, మచ్చలు తగ్గిపోతాయి.
- మారేడు కాయలను ఎండబెట్టి పొడిచేసి నీటిలో కలిపి మొటిమలు, మచ్చలపై పూయాలి.
- చనుబాలను మంచి గంధంలో కలిపి పూస్తే మొటిమలు తగ్గిపోతాయి.

"తప్పు. నాకిష్టంలేని పనులు చేసి నాకు అసహ్యం కలిగించకు!" అన్నాను కోపంగా.

"ఐతే, నేను మీకు నచ్చలేదా?"

"ఇక్కడ నచ్చడం ప్రధానం కాదు. ఇటు వంటివి నా మనసుకు సరిపడవు. ఒక్క నిజం మాత్రం చెబుతాను. నువ్వు గొప్ప అందగత్తెవు. నీ అందాన్ని ఇంత నీచంగా అమ్ముకోవడం నేను సహించను. కొంతకాలం వరకూ నిన్ను తలచు కున్నప్పుడల్లా నన్ను ఈ విషయం బాధపెడుతూనే వుంటుంది"

"ఎందుకు?"

"సౌందర్యాన్ని ఆరాధించే వ్యక్తిని గనుక"

శకుంతల మాట్లాడలేదు.

ఆమె ముఖంలోకి చూశాను.

తలదించుకుని ముభావంగా వుండి పోయింది.

"శకుంతలా! నా ఉద్దేశాలు నీకు ఆశ్చ ర్యంగా వుండవచ్చు. ఎవరి అభిప్రాయాలు వారివి. నీకు అభ్యంతరం లేకపోతే నీ గురించి తెలుసుకోవాలని వుంది. చెప్పగల వా?"

అప్పుడామె తలెత్తి నవ్వి - "నా గురించి కథ రాస్తారా?" అన్నది.

"మీరీ బతుకులోకి ఎలా విసిరివేయ బడ్డారో తెలుసుకుని కథ రాయాలని చాలా కాలం నుంచీ వుంది. అది నావల్ల జరిగితే ఎంతో సంతోషిస్తాను".

అంతవరకూ ఎంతో సరదాగా మాట్లా డిన శకుంతల కొన్ని క్షణాలు మౌనంగా వుండి ఆ తర్వాత ఇలా అన్నది -

"నా గత చరిత్రను, నా నడుస్తున్న చరిత్రను గురించీ నేను ఎన్నడూ ఆలో చించలేదు. నా మనసులో ఈరోజు ఎలా గడుస్తుందనేదే ప్రశ్న. నా వెనుక జీవితం, నా నీడన బతికేవాళ్ళు చాలామంది వున్నారు. తల్లీ, తండ్రీ, చెల్లెళ్ళు, కారుప్ర మాదంలో కాళ్ళు విరిగిపోయి నడవలేని భర్త. వీళ్ళందరికీ ఖర్చులు. ఇంటికి పెద్దదాన్ని గనుక అందరి బాధ్యత వహించక తప్పలేదు. బాధ్యతైతే వుంది. వారందరినీ ఎలా పోషించాలి? నేను ఎక్కువగా చదువుకోలేదు. ఒకవేళ చదువు కున్నా, వీళ్లందరినీ సుఖంగా పోషించేటంతటి ఆదాయం ఉద్యోగం చేస్తే వస్తుందా? రాదు. అందు కే..." శకుంతల ఆపైన చెప్పలేకపోయింది. గొంతు లోంచి మాట పెగల్లేదు!

నేను మాట్లాడకుండా ఆమెనే చూస్తూండిపో యాను.

చివరకు శకుంతల మళ్ళీ మాట్లాడసాగింది - "ఒకానొకరోజు నా జీవితానికి పులుస్టాపనేది లేకుండా 'కామా'లతోనే గడపాలనుకుని ఒకతనికి నన్ను నేను సమర్పించుకున్నాను.

ఆ రాత్రి... ఆ ఒక్కరాత్రికి వెయ్యి రూపాయలు సంపాదించాను.

ఆ వెయ్యి రూపాయలతో నావాళ్ళకు కావల సిన సదుపాయాలు కొన్ని రోజులు చేయగలిగాను. ఆ తర్వాత మళ్ళీ మామూలే! మరోరోజు.. మరో వెయ్యి రూపాయలు సంపాదన...." శకుంతల చెబు తుంటే ఆమె కంఠంలో బాధ స్పష్టంగా ధ్వని స్తోంది. రెండు కన్నీటిబొట్లు రాలాయి. ఆమె మాట్లాడాలని ప్రయత్నించినా మాట్లాడలేకపో యింది. శకుంతలను ఎలా ఓదార్చాలో నాకు తెలి యకపోయినా - "ఊరుకో" అని మాత్రం అనగలి గాను.

"ఇక్కడ మీకో విచిత్రమైన సంగతి చెప్పాలి రామారావు గారూ! మీరు రచయి తలు గనుక ఊహించగలరు. నా కుటుంబాన్ని మాత్రమే పోషించడానికి నేనీ పని చేయలేదు. ఇందులో నా స్వార్థం కూడా వుంది. ఈ స్వార్థం వెనుక నా యవ్వనం, నా కోరికలు నన్ను నీతిగా బత కనివ్వలేదు. నా భర్త కుంటివాడు. ఆయన ద్వారా నాకు సుఖం లేదు. మరి నేనేం చేయాలి? ఆనాటి సీతలా వియోగాన్ని భరించాలా? భరించగలను. ఎంతకాలం భరించాలి? సీతకు రాముడు వున్నాడు గనుక కొంతకాలం వియోగాన్ని భరించి ఆ తర్వాత సుఖం పొందింది. నాకూ భర్త వున్నాడు. కానీ, ఏం ప్రయోజనం? దేనికీ






## రంగంలోకి దిగిన రేఖ

రోనా ధోనా సినిమాలకు బాలీవుడ్‌లో క్రమేణా కాలం చెల్లుతోంది. సంసారపక్ష సినిమాలకు మెల్లిగా తెరపడిపోతోంది. నిన్నటిదాకా ఫ్యామిలీ హీరోయిన్లూ, హోమ్లీ హీరోయిన్లుగా పేరుపడ్డ తారలంతా మెల్లిగా విలువలకు, వలువలకూ చెల్లుచీటీ ఇచ్చేస్తున్నారు. జయప్రద 'దేహ' సినిమాలో డినో మోరియాతో పడక గది సన్నివేశాల్లో కనిపించబోతోంది. ఇదంతా చూసిన విజయ్ గిలానీ అనే ఓ నిర్మాతకు రేఖ గుర్తుకువచ్చింది. సౌందర్యం విషయానికి వస్తే రేఖకు ఎవరు సరి రాగలరు ? మామాటను బలపరిచే తరం ఇప్పటికీ లక్షల్లో వుంది. విజయ్ తీసే సినిమాలో రేఖతోపాటు మల్లికాషెరావత్ కూడా వుంటుంది. ఇది సెక్సీ కామెడీట. ఖ్వాహిష్ సినిమాలో 17 ముద్దులు వుంటే తమ సినిమాలో 31 ముద్దులుంటా యని నిర్మాత ముందే చెప్పేస్తున్నాడు. చాలా రోజుల తరువాత రేఖ ఇందులో తన హస్కీ వాయిస్‌తో ఓ పాట కూడా పాడబోతోంది. కష్మకష్ అనే సినిమాలో రేఖ పాటపాడిన విషయం గుర్తుందా?






## మళ్లీ షోలే సంచలనం

ఇరవై తొమ్మిది సంవత్సరాల తరువాత కూడా 'షోలే' సినిమా తన సత్తా చూపుతోంది. ఆనాడు విడుదలైన మినర్వా టాకీస్ తోపాటూ నగరంలోని మొత్తం పది థియేటర్లలో మళ్లీ కొత్త సౌండ్ ఫార్మట్‌తో విడుదలయి విజయభేరి మోగిస్తోంది. షోలేను తరాలతో నిమిత్తం లేకుండా ఈనాడూ యావన్మందీ చూస్తున్నారు. ఆరోజుల్లో షోలే మినర్వా థియేటర్‌లో 70 ఎం.ఎం. ఎయిట్‌ట్రాక్ సౌండ్ సిస్టంతో విడుదలయి అయిదున్నర సంవత్సరాలు ఆడింది. మొదటి మూడు సంవత్సరాలూ రెగ్యులర్ షోలతోనూ, చివరి రెండున్నర సంవత్సరాలూ మ్యాట్నీ షోలతోనూ నడిచింది. వస్తున్న కలెక్షన్లనుబట్టిచూస్తే ఇప్పుడు కూడా మళ్లీ శతదినోత్సవం చేసుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి.

పనికిరాడు. ఈ కోర్కెల నుండి శాశ్వతంగా దూరమవ్వడానికి నేను చచ్చిపోగలను. ఆ తర్వాత నా కుటుంబం ఏమవుతుంది? వారినెవరు పోషిస్తారు?... '' శకుంతల మాట్లాడలేకపోయింది. ఆమె కళ్ళల్లో కన్నీళ్ళు తిరుగుతున్నాయి.

''శకుంతలా! ఇంక చెప్పకు. నీ పరిస్థితిని అర్థం చేసుకోగలను. నేను నీకు ఏవిధంగానూ సహాయపడకపోయినా, ఇదిగో నా సంతోషంకొద్దీ ఇది నీకిస్తున్నాను. తీసుకో'' అంటూ చేతికొచ్చిన ఐదొందల రూపాయల నోటు తీసి ఇవ్వబోయాను.

శకుంతల నవ్వి – ''మీ దగ్గర ఊరికే తీసుకుని ఆ డబ్బును నా కుటుంబానికి ఖర్చుపెట్టలేను. నా మనసు అందుకు అంగీకరించదు. మీ సానుభూతి నాకు లభించింది. నాకంతే చాలు'' అంటుంటే శకుంతల కళ్ళల్లో మరోసారి నీళ్ళు నిలిచాయి.

ఈ సన్నివేశాన్ని భరించలేనట్లుగా శకుంతల అక్కడనుంచీ లేచి –

''చాలా పొద్దుపోయింది. మీరు కాసేపు పడుకోండి. నేనిప్పుడే వస్తాను'' అంటూ బయటికెళ్ళిపోయింది.

నేనాగదిలో పడుకున్నానే గానీ నిద్ర రావడం లేదు.

నాకు సంతోషంగానూ, విచారంగానూ వుంది.

శకుంతల తన జీవితాన్ని చెప్పి కథ రాయడానికి చక్కటి వస్తువు ఇచ్చింది. అందుకు శకుంతలకు కృతజ్ఞతలు. ప్చ్! పాపం! శకుంతల! ఆమె జీవితం ఎలా అయిపోయింది.

శకుంతలను గురించి కథ రాయాలి.

ఈ దేశంలో ఎంతమంది ఆడపిల్లలు ఎన్నిరకాలుగా తమ జీవితాలను ఎలా గడుపుకుంటూ వస్తున్నారో రాయాలి.

ఎంత ఆలోచించినా శకుంతల కథను ఏ రకంగా ముగించాలో నాకర్థం కాలేదు.

ఆలోచిస్తూనే కళ్ళు మూసుకున్నాను.

ఇంతలో చప్పుడైతే కళ్ళు తెరచి చూశాను.

ఎదురుగా శకుంతల.

''నిద్రపోతున్నారా?'' అన్నది.

''లేదు'' అన్నాను.

''నా కథనే రాయాలనుకుంటూ ఆలోచిస్తున్నారు కదూ! రాయండి. పత్రికలో నా కథ చదువుకుని సంతోషిస్తాను. అవునూ! నా గురించి ఏం రాయాలనుకుంటున్నారు?''

''ఆలోచిస్తున్నాను'' అన్నాను.

''రామారావు గారూ! ముగింపు నేను చెప్పనా?'' అన్నది నవ్వుతూ.

''అంతకంటేనా?'' అన్నాను సంతోషంగా.

''మీలా కథలు రాయడం నాకొస్తే ఎంతో బావుండేది. నా జీవితంలో ఎన్నో అనుభవాలు. ఎన్ని కథలైనా రాయొచ్చును. అవును. మీకు నిద్రొస్తోందనుకుంటాను. పడుకోండి'' అంటూ శకుంతల బయటికెళ్ళిపోయింది.

టైమ్ చూశాను. రాత్రి రెండు గంటలు దాటింది.

వళ్ళంతా చెమటలు పడితే లాల్చీ తీసి హాంగర్‌కు తగిలించి ఫాన్ స్పీడ్ పెంచి కళ్ళు మూసుకున్నాను.

* * *

హఠాత్తుగా మెలకువ వస్తే లేచాను.

ఆ గదిలో నేనొక్కడినే వున్నాను.

లేచి జీరోవాల్ట్ బల్బ్ దగ్గరకెళ్ళి టైమ్ చూశాను.

తెల్లారి ఐదు గంటలు కావస్తోంది. దగ్గరకు వేసుకున్న తలుపులు తీసి వరండాలోకొచ్చి చూశాను. నా స్నేహితులందరూ ఆదమరచి నిద్రపోతున్నారు. ఐతే, నాకెక్కడా శకుంతల కనిపించలేదు.

బహుశా, శకుంతలను పంపించేసి వుంటారు. లాల్చీ తీసుకోబోతుండగా జేబులో ఏదో కాయితం కనిపించింది. లైటు వేసి తీసి చూశాను.

నేస్తమా!

చెప్పకుండా వెళ్ళిపోతున్నాను. చెప్పకుండా వెళ్ళిపోవడం నాకు మంచిమార్గంగా తోచింది. నా జీవితాన్ని అందుకు నేను అనుసరిస్తున్న పద్ధతులను మీకు చెబితే నామీద అంతులేని సానుభూతి చూపించి నాకు సహాయం చేయాలనుకున్నారు. అందుకు మెనీమెనీ థాంక్స్. ఐతే, రాత్రి మీకు పూర్తిగా అబద్ధం చెప్పాను. ఆశ్చర్యపడకండి. ఇప్పుడు నేను చెప్పేది పూర్తిగా నిజం!

నాకు పెళ్ళై భర్త వున్నాడని చెప్పాను. అది అబద్ధం. అసలు నాకు పెళ్లే కాలేదు. బి.ఎ. మాత్రం పాసయ్యాను. ఎన్నోచోట్ల ఉద్యోగం కోసం ప్రయత్నం చేశాను. ఎక్కడా దొరకలేదు. కుటుంబాన్ని పోషించాలి. తప్పదు గదా! మా కుటుంబాన్ని ఎన్ని రోజులని పస్తులుంచాలి? అందుకే కుటుంబాన్ని పోషించడానికి ఈ వృత్తిని ఎన్నుకున్నాను. ఇదీ ఒకరకంగా ఉద్యోగమే కదా!

ఏమంటారు?

రాత్రి మీరు డబ్బు ఇవ్వబోతుంటే తీసుకోలేదు.

ఇప్పుడు మీ జేబులోంచి తీసుకున్నాను.

ఎందుకో తెలుసా?

నా గురించి మీరు కథ రాస్తారు.

మీరు కథ రాయడానికి కావలసిన ఇన్‌స్పిరేషన్ ఇచ్చాను గదా.

ఇంతకంటే ఈ కథకు ముగింపు ఇంకేం కావాలి?

శెలవ్

శకుంతల

ఆ ఉత్తరం చదివిన నాకు 'శకుంతల' అంటే సానుభూతి కలుగలేదు. ఇంకెప్పుడూ 'శకుంతల' గురించి కథ రాయకూడదని నిర్ణయించుకున్నాను!